

హైదరాబాదుకు ప్రయాణమయ్యారు సుబ్రహ్మణ్యం మాస్టారు. జీవితంలో అరవయ్యో పడిని మరొక నాలుగు సంవత్సరాలలో చేరుకోబోతున్న ఆయన తొలిసారిగా చేస్తున్న అతి దూరపు ప్రయాణం. ఒక్కగాని ఒక్క కొడుకు రమ్మని ఎన్ని ఉత్తరాలు వ్రాసినా, ఉన్న ఊరు, కన్నతల్లి అనే నానుడి ప్రభావం కదలనిచ్చింది కాదు. ఆరుమాసాల క్రితం రిటైరైన ఆయనకు కొడుకు—కోడల్ని చూసి రావాలనే తలంపు కలిగింది. పొలంను ఇల్లును పొరుగువాళ్ళకు అప్పగించి ప్రయాణమయ్యారు.

వారం రోజుల్లో నగరంలో ముఖ్యమైనవాటిని వెంట ఉండి తండ్రికి చూపించాడు గోపాలకృష్ణ. ఇంకా చూడదగ్గవాటిని తనంతట తనే చూడసాగారు సుబ్రహ్మణ్యంమాస్టారు.

'హోరుంటే తల కాస్తుంది.' మాస్టారు తెలుగు పండితులైనా, హిందీ భాషతో మంచి పరిచయమున్న వ్యక్తి. హైదరాబాదు నివాసుల్లో సగం మంది హిందీనే మాట్లాడతారు. కాని, వాళ్ళ భాష వ్యాపార పద్ధతి వరకే పరిమితం. కొన్ని చోట్ల ఆయన హిందీ—మాటలు అర్థంకాక తెల్ల ముఖాలు వేసినవాళ్ళూ ఉన్నారు. వాళ్ళను చూసి, తనలో తనే నవ్వుకున్నారు.

ఆరోజు సుల్తానుబజారునుంచి, కోటీకి నడుస్తున్నారు మాస్టారు. పగలు పదిగంటలు దాటుతోంది. బజార్లన్నీ జన ప్రవాహంతో నిండుగా కదలిపోతున్నాయి. ఎండ చుర్రుమంటోంది. ఒక పత్రికల షాపుముందు నిలబడి దినపత్రిక కొన్నారు మాస్టారు. మెయిన్‌హెడ్డింగ్స్ చూసి, బస్సుస్టాపు వైపుకు నడవసాగారు.

బస్సుస్టాపులో క్యూ కొల్లేటి చాంతాడులా ఉంది. వెళ్ళి వెనకగా నిలబడ్డారు మాస్టారు. బస్సుకోసం ఎదురు చూడసాగారు. అదే సమయంలో ఒక సన్నని పొడుగాటి యువకుడు వచ్చి ఆయన వెనుక నిలబడ్డాడు.

మాసిన బట్టలు, పెరిగిన గడ్డం, పీక్కుపోయిన ముఖంగల ఆ యువకుడు మాస్టారిని పరీక్షగా చూస్తున్నాడు. ఆయన ఇదేం గమనించకుండా బస్సు రావల్సిన దిక్కుగా చూస్తున్నారు. బస్సు వస్తోంది. క్యూ చెదిరిపోయింది. "మాస్టారూ!" అన్నాడు ఆ యువకుడు. రొద చేస్తూవచ్చి ఆగిన బస్సు శబ్దం ఆ మాటలను మింగివేసింది. అంతా తోసుకుంటూ ఎక్కుతున్నారు. "జాగాలేదు" అని బెల్లు మోగించాడు కండక్టరు. బస్సు కదిలి వెళ్ళిపోయింది. ఎక్కగా మిగిలినవాళ్ళు నిరాశగా మళ్ళీ క్యూలో నిలబడ్డారు.

"మాస్టారూ!" ఈసారి కొంచెం గట్టిగా

36—వ పేజీ చూడండి





## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగామేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయితు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (W. P.) JULLUNDUR CITY

పౌడర్లలోకెల్ల మేలైనది




రాజా టాల్కం పౌడరు
మంచి సువాసనగలది

మణ్యాం & కంపెనీ, బెంగుళూరు-20.

క్రింది చోట్ల యందు లభించును:

బెజవాడ వెంకన్న & సన్సు, రాజమండ్రి. • పువ్వాడ పుల్లయ్య & సన్సు, విజయవాడ. • రామా వీజెస్సీస్, నెల్లూరు. • రవి & కంపెనీ, 83, బందరువీధి, మద్రాసు-1. • సిటీ ఎంపోరియం, మాణిక్యమందిర్, కాకినాడ.

# వ్యధిత హృదయాలు

22—వ పేజీ తరువాయి

అన్నాడు ఆ యువకుడు. ఆయన వెనక్కి తిరిగి చూశారు. "మీరు సుబ్రహ్మణ్యం మాస్టారు కదూ?" అన్నాడతను. కళ్ళజోడులోనుంచి పరీక్షగా చూడసాగారు మాస్టారు. "కులువపూడి. అవునా?" అన్నాడు. ఆయన తల ఊపారు. "నన్ను గుర్తుపట్టగలరా?" అతను గ్రహించాడు, ఆయన తనను గుర్తుపట్టలేకపోతున్నాడని. ఎంతకీ అతనెవరో గుర్తు రావటంలేదు మాస్టారికి.

"నేను మాస్టారూ! ముకుందరామయ్యగారి పెద్దబ్బాయి చంద్రమౌళిని" అన్నాడు. ఆయన కళ్ళలో లీలగా మెదిలింది చంద్రమౌళి స్వరూపం. 'అవును. అతనే చంద్రమౌళి, అదే ముఖం, అదే మచ్చ......కుడిప్రక్క బుగ్గమీద వయసుతోపాటు అంత పుట్టుమచ్చ. ఒక్కసారి ఆయనలో ఆనందం తరంగాల్లా లేచిపడింది. "నువ్వట్రా మౌళీ!" అంటూ, పరిసరాల్ని గమనించకుండానే అప్యాయంగా కౌగలించుకున్నారు. ఆయన కౌగలిలో ఆత్మీయతను చవిచూస్తూ, సిగ్గుతో తల వంచుకున్నాడు చంద్రమౌళి.

"నీకింకా ఆ సిగ్గుపోలా" అన్నారు మాస్టారు నవ్వుతూ. బస్సు వచ్చింది. అంతా ఎక్కుతున్నారు. అతని భుజంమీద చేయివేసి మాట్లాడుతూ బస్సును చేరుకుని, "వస్తా మౌళీ!" అని భుజంమీది చేతిని తీస్తూ, "నువ్వూ ఈ బస్సులోనేనా వెళ్ళేది?" అనుమానంగా ప్రశ్నించారు.

ఆయన చేతిని పట్టుకుని, "ఎక్కడికి వెళ్తారు మాస్టారూ! ఒకసారి మా ఇంటికి రారూ!!" అడిగాడు. అతని గొంతులో ఆహ్వానంకంటే ప్రాధేయపూర్వకత్వం హెచ్చుగా ధ్వనించింది. "ఇప్పుడా?" అన్నారు మాస్టారు ఏదో ఆలోచిస్తూ. "రండి. మాస్టారూ!" అన్నాడు అతను దీనంగా. ఒకసారి అతనిని దీర్ఘంగా చూసి, "సరే పద" అన్నారు.

అతను ఉత్సాహంగా "ఈ బస్సు ఆఫీసువైపుకే వెళ్ళేది; ఇంటివైపుకు వెళ్ళాల్సింది మరొకటి" అని మరొక బస్సుస్టాపుకు ఆయనను వెంటబెట్టుకు నడిచాడు.

త్రోవలో అడిగారు సుబ్రహ్మణ్యం మాస్టారు, "సుగుణ కులాసాగా ఉందా? ఎంతమంది పిల్లలు. ఇప్పుడేం చేస్తున్నావ్?" అని.

"కులాసాగానే ఉంది. ఇద్దరు మగపిల్లలు; ఇక్కడ ఎ.జి.ఆఫీసులో అటెండర్‌గా పని చేస్తున్నాను" చివరి మాటను చెప్పటానికి అతను సిగ్గుపడ్డాడు. అభిమానంతో గొంతు వణికింది.

"నాన్నగారు పోయారు తెల్సా?" అన్నారు మాట మారుస్తూ.

క్షణంలో అతని ముఖం నల్లబడిపోయింది. "తెల్సింది మాస్టారూ! కానీ, రాలేకపోయాను" విచారంతో అతని గొంతు పూడుకుపోయింది. వస్తున్న కన్నీళ్ళను ఆపుకుంటూ, "తమ్ముడు కులాసాగా ఉన్నాడా?" అన్నాడు.

మాస్టారుకి ఆ సమయంలో ఏదో చెప్పాలనిపించింది. ఎందుకనో విరమించుకుని, "ఊ" అని మాత్రం సమాధానమిచ్చారు.

"మీరు రిటైరయ్యారా, విలాంబరం మాస్టారి

ఇంట్లో అంతా కులాసాగా ఉన్నారా?" ప్రశ్నించాడు మౌళి

"నేను రిటైరై ఆరునెల లయింది ఆయనా రెండు, మూడేళ్ళలో రిటైరౌతాడు చిన్న అమ్మాయికి పెళ్ళి చెయ్యాలనుకుంటున్నాట్ట ఆమధ్య రెండు, మూడు సంబంధాలు చూసి వచ్చానని విన్నాను" అని చెప్పారు చంద్రమౌళి దీర్ఘంగా నిట్టూర్చాడు

మాటల్లో బస్సు వచ్చి వాళ్ళముందు ఆగిన సంగతి, ఎక్కాలన్న తలంపూ మర్చిపోయారు బయల్దేరబోతుండగా ఖంగారుగా ఎక్కేశారు. బస్సులో మౌళి డబ్బు ఇచ్చి టిక్కట్లు తీసుకున్నాడు ఎదురుగా కూర్చున్న చంద్రమౌళిని, సుబ్రహ్మణ్యం మాస్టారు ఇప్పుడు తీరికగా, స్పష్టంగా చూడసాగారు పచ్చగా దబ్బపండు రంగులో బంతిలాగా గంతులువేస్తూ, చిరునవ్వు చిందుతుండే ఆనాటి మౌళికీ, వళ్లకప్పువేసి, చిక్కి చీపురుపుల్లలాగా మారిన ఈనాటి చంద్రమౌళికీ పోలికల్ని తేడా కడుతున్నారు మాస్టారు

* * *

అయిదు సంవత్సరాలకుపూర్వం కలువపూడిలోని హైస్కూలు విద్యార్థి చంద్రమౌళి అప్పుడు అతని వయస్సు ఇరవై సంవత్సరాలు ఫోర్తు ఫారం దగ్గరనుంచీ అతను సుబ్రహ్మణ్యంగారి విద్యార్థి క్లాసులో గొంతువిప్పి తెలుగు—పద్యం చదివితే, స్కూలు మొత్తం పాఠాలు ఆపుకుని పద్యం వినటంలో లీనమయ్యేవారు. క్లాసు మొత్తం మీద అతనే ఫస్టు మార్కులు తెచ్చుకుంటూ ఉండేవాడు అందువల్లనే ఏమాస్టారికి అతనంటే ఒక విధమైన అభిమానం

పదెకరాల పొలం, పెద్ద మండువా ఇల్లుకు అధిపతి ముకుందరామయ్య ఆయనకు ఇద్దరు కొడుకులు పెద్దవాడు చంద్రమౌళి, రెండవవాడు సత్యం మౌళి పదహారవయేట ముకుందరామయ్యభార్య దివంగతురాలైంది చిన్నతనంనుంచీ చంద్రమౌళి చాలా అణకువ, వినయ విధేయతలు గలవాడుగా ఉండేవాడు సత్యం చాలా పొగరుమోతుతనంగా ఉండేవాడు మౌళికి చదువు ధ్యాస తప్ప, మరొక ధ్యాస ఉండేదికాదు సత్యం పొలాల వెంట పాలేళ్ళతో షికార్లు తిరిగేవాడు ఇద్దర్నీ రెండు కళ్ళుగా ఎంచుకుని ఆనందించేవాడు ముకుందరామయ్య ఎవరైనా అడిగితే "నాకేమయ్యా! ఇద్దరు కొడుకులు ఒకడు చదువుల సరస్వతి అయితే, మరొకడు నాగలిపట్టి మట్టిలో బంగారం పండించే రైతు—రాజవుతాడు" అని గర్వంగా చెప్పేవాడు

సుబ్రహ్మణ్యం మాస్టారికి, ముకుందరామయ్యతో జరిగిన పరిచయం అతి విచిత్రం ఆరోజు మధ్యాహ్నం స్కూలు విరామ సమయంలో ఎదురుగా ఉన్న హొటల్లోకి వెళ్ళి ఫ్యాన్ క్రింద కూర్చుని, కాఫీకి ఆర్డరిచ్చారు మాస్టారు ఎదురుగా ముకుందరామయ్య కూర్చుని ఫలహారం చేస్తున్నాడు. ఆ సమయంలో తినటానికి హొటల్‌కు వచ్చిన ఒక వ్యక్తికీ, సర్వయర్‌కూ చిన్న వాగ్యుద్ధం జరిగింది చూస్తూండంగానే పెద్దదైంది కుర్చీలు జరిగాయి బల్లలు ఎగిరిపడ్డాయి ప్లేటులోని గారెలను తుంచి నోట్లో వేసుకుంటూ పోట్లాట చూస్తున్నాడు ముకుందరామయ్య హొటల్ యజమాని గలభా చేసేవాళ్ళను బయటికి నెట్టివేస్తున్నాడు. అటుగా చూస్తూ, ప్లేటులోకి చేతిని పెట్టబోయిన ముకుందరామయ్య ఖంగారుగా బల్లవైపుకు తిరిగాడు తోపులాటకు బల్ల జరిగి ప్లేటు జారి, మాస్టారిముందు ఆగింది పెద్దగా నవ్వారు మాస్టారు. ఆయనతో శృతి కలిపాడు ముకుందరామయ్య. ఇద్దరూ పరిచితులయ్యారు మాటల్లో మధ్యలో చంద్రమౌళి విషయం వచ్చింది అప్పుడతను ఫిఫ్తుఫారం చదువుతున్నాడు ముకుందరామయ్యకు ఇతర భాషలు తెలియకపోయినా, తెలుగులో రామాయణ, భారత, పురాణాలు క్షుణ్ణంగా చదివినవాడు. ఆ పరిచయమే వారిని స్నేహితులుగా మార్చింది. అది మొదలూ తరచు ఒకరింటికి ఒకరు వెళ్ళివస్తూ ఉండేవాళ్ళు

గోపాలకృష్ణ పదేళ్ళవాడుగా ఉండగా, సుబ్రహ్మణ్యం మాస్టారి భార్య అన్నపూర్ణ పోయింది తల్లిలేని ఆ పిల్లవాణ్ణి పెంచటం చాలా కష్టంగా ఉండేది ఒంటరిగాడైన సుబ్రహ్మణ్యం మాస్టారికి అందువల్ల ఏలూరులో తమ్ముని ఇంట్లో గోపాలకృష్ణను ఉంచేశారు ఎప్పుడైనా చూడాలనుకుంటే వెళ్ళి, చూసొచ్చేవారు. లేకపోతే శలవుల్లో కొడుకును తెచ్చుకుని కొన్ని రోజులు తనవద్ద ఉంచుకుని పంపేవారు. మొదట బాధాకరమనిపించినా, క్రమక్రమంగా అలవాటు పడిపోయారు

* * *

"ఇది మన బస్సు స్టేజీ మాస్టారూ! ఇక్కడే మనం దిగాలి" అంటూ మాస్టార్ని కుదిపాడు మౌళి ఉలిక్కిపడిలేచి నిలబడ్డారు సుబ్రహ్మణ్యం మాస్టారు ఇద్దరూ బస్సు దిగారు "ఇక్కడి నుంచీ రెండు మైళ్ళదాకా వెళ్ళాలి బస్సులు లేవు, రిక్షాలో పోదామా?" అన్నాడు మౌళి ఎండ కాంతికి కళ్ళు చెదురుతున్నాయి. "సరే" అన్నారు రిక్షా కుదుర్చుకుని ఎక్కి కూర్చున్నారు త్రోవలో ఏవేవో ప్రశ్నలు వేస్తున్నాడు మౌళి ఉత్సాహంగా మాస్టారు పరధ్యాన్నంగా జవాబులు ఇస్తున్నారు.

* * *

ఆదిశేషయ్య, ముకుందరామయ్య బావమరిది చెల్లెలు పోయినప్పటినుంచీ భార్యతోసహా బావగారి ఇంట్లో కాపురం పెట్టాడు అతనికి ఒక్కత్తే కూతురు చిట్టెమ్మ, పొట్టిగా, నల్లగా, పెళ్ళీడుకు ఎదిగిఉంది. దాన్ని ఎలాగైనా మౌళికిచ్చి చేసి, తనకున్న ఆస్తిని బయటికి పోకుండా చేసుకోవాలని తలంపు అయిన సంబంధం కాబట్టి ముకుందరామయ్య అభ్యంతరం చెప్పలేదు

ఆరోజు కలువపూడి హైస్కూలు వార్షికోత్సవం మధ్య తరగతి కవులు, కళాకారులు కొంతమంది వచ్చి తోచిన విధంగా ఉపన్యాసాలిచ్చారు సుబ్రహ్మణ్యం మాస్టారు సుమారు రెండు మాసాలు కష్టపడి వ్రాసిన గేయ నాటిక 'పార్వతీ కల్యాణం' చివర్లో ప్రదర్శించబోతున్నారు అవ్యక్తమైన ఆనందంతో ఖంగారుపడిపోతున్నారు మాస్టారు ఆది శంకరుడుగా మౌళి వేషం కట్టాడు పార్వతి వేషాన్ని మొదట్లో ఒక విద్యార్థికి ఇవ్వాలనుకున్నారు నీలాంబరం అందుకు అభ్యంతరం చెప్పాడు సుగుణ చేత ఆవేషం వేయిద్దామన్నాడు మాస్టారు సంశయించారు "ఫర్వాలేదు సుబ్రహ్మణ్యం! పిల్లలు మన చేతులుదాటిపోయేటంతవాళ్ళు కాలేదులే" అన్నాడు నవ్వుతూ

ప్రదర్శనం ప్రారంభమైంది. పరమశివుడు


శుక్లనష్టము, అత్యుష్ణము, ధాతుదౌర్బల్యము నరముల బలహీనత, శరీర కృశత్వము, దడ

**నాజీ ప్రభ (బంగారు చేరినది)**

హరించి వీర్యవృద్ధి గలిగించు రసాయనం.

సీసా రు 5/—పోష్టు ఖర్చులు రు 1-25అదనం.

**మకరధ్వజతిల్ల (పై మర్దనకు)**

అంగనరములు బలహీనత చెంది సన్నగిల్లినచో

సీసా రు 6/- స్పెషల్ రు 10/-పోస్టేజి1-25

**చరకాశ్రమం ఫార్మశీ (ఫోన్ 2240).**

గిరి వీధి సత్యనారాయణపురం—విజయవాడ—3.

**నెర్వీటాల్**

నరముల బలహీనతకునూ, రక్తపోటుకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.

8 ఔ సీసా 5-75, పోస్టేజి 1-75

**ఇండియన్ మెడిసన్ హౌస్,**

**విజయవాడ-2.**

**RATNAM'S N-OIL**

(పై పూతకు మాత్రమే)

అంగ నరములు బలహీనత చెంది, చిన్నదైనచో తిరిగి యధాప్రకారం అయి పూర్తి సౌఖ్యమనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది 1 సీసా రూ. 10/—లు. వి :. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది ఇందులో స్పెషల్ రకం అర్జంటు గుణమునకు రూ 25-0-0 లు.

**డాక్టర్ రత్నం సన్స్, (Estd 1904)**

మలకపేట బిల్డింగ్స్, అజంపూరా మార్కెట్ వద్ద,

హైదరాబాద్ 24 (ఆంధ్రప్రదేశ్)

**"హిస్ మాస్టర్స్ వాయిస్"**

**H. M. V.**

క్రొత్తమోడలు రేడియోలు

పనిచేయుటలోను, శ్రావ్యములోను

శ్రేష్టమైనవి

"లిటిల్ నిప్పర్" AC/DC

మోడలు-5270 ధర రు 250/-

"7 ట్రాన్సిస్టర్ - కాస్మోపాలిటన్"

మోడలు-5760 ధర రు. 350/-

"8 ట్రాన్సిస్టర్ - ఫైర్‌బర్డు"

మోడలు-5761 ధర రు. 475/-

(ఎక్సైజు, స్థానికపన్నులు అదనం)

అనేకరకాల రేడియోలు, స్పేర్‌పార్టులు లభించును

**మాధవ & కో.**

పార్కురోడ్ : విజయవాడ-1.

ఘనంగా స్వాగతాలు యిస్తేనూ నా గొప్ప మౌళి! అప్పుడెవరూ అటువంటి ఆడంబరాన్ని కోరరు.. ఇంతకీ అమ్మాయి ఏదీ, కనిపించదేం'' అన్నాడు

"వస్తుంది, పంపుకు నీళ్ళకోసం వెళ్ళి ఉంటుంది ఒక గంట ఆలస్యంచేస్తే ఆపూటకు నీళ్ళను గూడా రేషన్ చేసుకోవల్సి ఉంటుంది యీ నగరంలో,'' అంటూ అతనూ చాపమీద కూర్చున్నాడు మాస్టారి నోటివెంట మాట రావటంలేదు మౌనంగా మళ్ళీ చుట్టూ చూడసాగారు "ఇంకా ఏమిటి మాస్టారూ! మన వూరి విశేషాలు, మీ రిక్కడికి ఏమైనా పనిమీద వచ్చారా, లేక ఆంధ్రుల రాజధానిని చూద్దామని వచ్చారా?'' అన్నాడు మౌళి

"మా అబ్బాయి సెక్రటేరియట్‌లో పనిచేస్తున్నాడుగా, చూద్దామని వచ్చాను. అనుకోకుండా పూర్వ విద్యార్థిని కూడా కలుసుకున్నాను'' అన్నారు నవ్వుతూ.

ఒక యువతి పెద్ద బాల్చీతో నీళ్ళు తెస్తూ, క్రొత్త వ్యక్తి కనిపించటంతో, బాల్చీని ఒక మూలగాపెట్టి, పమిట శరీరం అంతా కప్పుకుంది

"సుగుణా! చూడు, వీ రెవరు?'' అన్నాడు మౌళి. చిన్నగా నవ్వింది సుగుణ. "గుర్తు పట్టావా?'' అన్నాడు సుగుణ తలవంచుకుని, "మాస్టారు కదూ!'' సన్నగా, నవ్వుతూ, "అంతా కులాసాగా ఉన్నారా మన ఊళ్ళో మాస్టారూ!'' అంది "అంతా కులాసాగానే ఉన్నారుతల్లీ!'' అన్నారు ఆప్యాయంగా ఆమెవంక చూస్తున్న మాస్టారు

మౌళి లేచి నిలబడి, "ఇప్పుడే వస్తాను మాస్టారూ!'' అంటూ సంచీ తీసుకుని బయటికి వెళ్ళాడు "కూర్చో తల్లీ!'' నిలబడే ఉన్న సుగుణను చూస్తూ అన్నారు మాస్టారు ఒదిగి పొందికగా కూర్చుంది

సుగుణ చాలా చిక్కిపోయింది నీరసం ఆమెలో కొట్టవచ్చినట్టు కనిపిస్తోంది బహుశా సంసార భారం పైనపడటంవల్లనేమో ఆమె ఏవేవో ప్రశ్నలు వేస్తోంది ఆయన జవాబులు చెబుతున్నారు ఒక చిన్నపిల్ల గుమ్మం ముందు నిలబడి, "అక్కా! అమ్మ రమ్మంటోంది'' అని చెప్పి వెళ్ళిపోయింది "ఇప్పుడే వస్తాను మాస్టారూ!'' అని చెప్పి బయటికి వెళ్ళింది సుగుణ

ఏమీ తోచక చుట్టూ చూశారు మాస్టారు. దూరంగానే నేలమీద ఒక పుస్తకం కనిపించింది వంగి, అందుకుని చూశారు అది ఒక యస్. యస్. యల్. సి. ఇంగ్లీషు టెక్స్ట్ పుస్తకం. పేజీలు తిప్పారు. రెండవ పేజీలో 'సుగుణ' అన్న పేరు కనిపించింది. పుస్తకం మూసి, బజారులోకొన్న పేపరు తెరిచారు సుగుణ ఒకసారివచ్చి ఒక పళ్లెం నిండా కాగితాలు అంటించబడ్డ బిళ్ళలను తీసుకు వెళ్ళింది మాస్టారు పేపరు చదవసాగారు

* * *

పరీక్షా ఫలితాలు ప్రకటించబడ్డాయి ఆ సంవత్సరం మౌళి పాసయ్యాడు సుగుణ పరీక్ష పోయింది ముకుందరామయ్య, మౌళిని బందరు కళాశాలలో జేర్పించాడు ఆదిశేషయ్య, భార్యతో సహా నేవల్లూరికి అంగీగా బందరు కళాశాలల కాపురం పెట్టాడు ఒగి మొదటిగా మౌళి, కలువపూడికి వచ్చేవాడు, లేక సరవై రోజులకు ఒకసారివచ్చి బియ్యం, పప్పులను పట్టించుకు వెళ్ళేవాడు వచ్చినప్పుడల్లా సుబ్రహ్మణ్యం మాస్టారిని, నీలాంబరంగార్ని చూసి వెళ్లేవాడు.

అది ఆగష్టునెల చివరి భాగం మౌళి ఇంటరు మొదటి సంవత్సరం పూర్తిచేసి, రెండవ సంవత్సరం చదువులో జేరాడు. ఆరోజు మధ్యాహ్నం టీచర్స్ రూములో కూర్చుని లైబ్రరీనుంచి తెచ్చుకున్న పుస్తకాన్ని చదువుకుంటున్నారు సుబ్రహ్మణ్యం మాస్టారు చుట్టూ చూసుకుంటూ, లోపలికి వస్తున్నాడు మౌళి పుస్తకంలోనుంచి తల ఎత్తి చూసి, "ఎప్పుడు వచ్చావ్ మౌళీ! పని మీద వచ్చావా?'' అన్నారు మాస్టారు "అవును మాస్టారూ! మీతో మాట్లాడాలి ఒకసారి వస్తారా'' అన్నాడు మాస్టారులేచి నిలబడి అనుసరించారు ఇద్దరూ హోటల్లోకివెళ్ళి కూర్చున్నారు మౌళి ఎలా ప్రారంభించాలా అని ఆలోచిస్తున్నాడు సుగుణను వివాహం చేసుకుంటున్నాను మాస్టారూ!'' అన్నాడు చివరికి ఆశ్చర్యంతో మాస్టారి కనుబొమ్మలు విశాలమయ్యాయి మండు వేసవిలో పిడుగుపడినట్టనిపించింది అతనివంక చూశారు "అవును మాస్టారూ!'' ఆదివారం చర్చిలో వివాహం చేసుకుంటున్నాం, మీరూ రండి'' అన్నాడు

మాస్టారికి ఏమి చెప్పాలో అర్థం కాలేదు మనస్సు కంగారుపడిపోతోంది "మీ నాన్న ఈ పెళ్ళికి అంగీకరించారా, నీలాంబరం ఒప్పుకున్నాడా?'' అన్నారు ఆత్రతగా

"మా నాన్నగారికి తెలియదు. నీలాంబరంగారు ఊళ్ళోలేరు''

"చూడుమౌళీ! ఉడుకురక్తపు వేడిలో తొందరపడకు నువ్వు ఏమి చేస్తున్నావో ఒకసారి వెనక్కితిరిగి ఆలోచించుకో, నువ్వింకా రెక్కలురాని పక్షివి అన్నమాట మరిచిపోకు, లోకాన్ని ఎదిరించే శక్తి నీ కింకా రాలేదు నా మాట విను ''

"లోకం ఏం లోకం మాస్టారూ! రాతియుగంనాటి మాట చెపుతారు అయినా నేను పెళ్ళి చేసుకుంటే ఈ లోకంతో ఏం చేస్తుంది దీనితో నాకు ఏం పని''

"నీకు ఇప్పుడు నేనేమి చెప్పలేను మౌళీ! నా మాట విను కనీసం డిగ్రీ పుచ్చుకునేదాకానయినా పెళ్ళిమాట తలపెట్టకు ఈ సమయంలో ఆమెను వివాహం చేసుకుంటే, మీ నాన్న విన్నా కాదన్నాడంటే నీ గతి అధోగతి అయిపోతుంది మౌళీ!'' మాస్టారు బాధగా చెప్పుకుపోతున్నారు.

'ఇప్పుడు నేను సుగుణను వివాహం చేసుకోకపోతే ఇంక మా జీవితాలు కలవకపోవచ్చు. నీలాంబరంగారు సుగుణకు పెళ్ళి సంబంధం చూసి రావటానికి వెళ్ళారుట ఈ సంవత్సరం చదువు పూర్తి కాగానే మా నాన్న, మా మేనమామ కూతురికి నన్ను ఇచ్చి చెయ్యాలనుకుంటున్నారు. ఏమైనా సరే ఇది ఇట్లా జరిగి తీరాల్సిందే నా స్నేహితులు కొందరు వస్తామన్నారు మీరూ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు చర్చికిరండి'' అని లేచి నిలబడ్డాడు మౌళి

"సరే నువ్వు పద'' అని పైన గిరగిరా తిరుగుతున్న ఫానువంక చూస్తూ, కళ్ళు మూసుకున్నారు మాస్టారు. ఆయనకు ఇదంతా ఒక కలలాగా అనిపించింది 'మౌళిలో ఎంత మార్పు వచ్చింది సంవత్సరంక్రితం తలవంచుకు తిరిగే మౌళికి, ఈ నాడు సంఘాన్ని సహితం ఎదిరించటానికి సిద్ధపడుతున్న మౌళికి ఎంత వ్యత్యాసం! సాధారణంగా ఇలాంటి ప్రేమ వివాహాలు కళాశాల జీవితంలోనే ప్రారంభమవుతాయి, ఒక సంవత్సరం కాలేజీ

## పూలవర్షం!

ఐ. నాగమల్లారెడ్డి

తెల్లగా ఫలియించి యుండిన
మల్లెపూలను పాపచూచెను
కొల్ల గుల్లలు కోయవలెనని
ఉల్లమందున తలచెనూ!

పందిరెంతో యెత్తుగాను
అందకుండా వుండెనూ
ఎగిరియెగిరియు చిట్టిపాప
ఎన్నొసారులు చూచెనూ!

మచ్చుకైనను ఒక్కపూవు
ఖచ్చితంబుగ కోయలేక
పూలపందిరి చుట్టు తిరిగెను
చాలసారులు పట్టువిడక...!

తోట్లతూదకోక గట్టిపూవా
తొట్టగాని చిట్టిపాప
చెట్టుచుట్టును పాతినట్టి
కట్టెలన్నిటి పట్టికదుప...

పాపతలపై పూలవర్షం
ఏపుమీరగ కురిసెనూ
కన్నతల్లికి ముదనివార్షం
పెన్నలాగా పొంగెనూ!

పరుగు పరుగున చిట్టిపాపను
ఉరముమీదను చేర్చితల్లి
పువ్వులన్నియు యేరికూర్చి
బుల్లి జడలో పెట్టెతల్లి...!

అనేక మాటలు అనిపించుకున్నారు. అనవసరంగా. నన్ను క్షమించండి. ఏనాడైనా మా నాన్నగారి మనస్సు మార్చుకుని మీతో మాట్లాడితే ఆయన మాటను నేను పాటించలేకపోయినందుకు క్షమా పణ కోరుకున్నానని చెప్పండి" అంటూ ఉండగా, అతనికళ్ళు చెమ్మగిల్లాయి. నోట మాటరాక రెండు చేతులూ ఎత్తి నమస్కరించి, పెట్టెను తీసు తీసుకున్నాడు. మాస్టారికి కళ్ళనీళ్ళ పర్యంతమైంది. దూరంగా వెళ్ళిపోతున్న, క్రొత్తగా సంసార జీవి తంలో ప్రవేశించబోతున్న మౌళిని చూస్తూ నిలబడి పోయారు.

* * *

సుగుణ వచ్చింది. "ఎక్కడికి వెళ్ళావ్! మాస్టార్ని ఒంటరిగా వదిలి" అంటూ కేకలు వేశాడు మౌళి" అహ..........ఏం మౌళి! నీకూ కోపం వస్తోందే?" అన్నారు మాస్టారు నవ్వుతూ. "అవును మాస్టారూ! పిల్లల తండ్రులయ్యారుగా" అంది సుగుణ.

"ఆ, ఆ, పద" ఇద్దరూ వంటిల్లు అనబడే గదిలా వెనక్కి నడిచారు. ఒక ప్లేటులో మామిడి పండు ముక్కలు, అరటిపళ్లూ తెచ్చి మాస్టారి ముందు ఉంచుతూ, "తీసుకోండి మాస్టారూ!" అన్నాడు మౌళి. కంగారుగా "అరరే, ఇదేమిటి నేను భోజనం చేసే ఇంటివద్దనుంచి బయల్దే రాను మౌళి!" అన్నారు. "ఫరవాలేదు, తీసుకోండి!" బలవంతం చేశాడు మౌళి.

"నా మాట విను మౌళి! ఇన్ని తినలేను! పోనీయ్ తృప్తికోసం రెండు ముక్కలు తీసుకుంటాను" అని రెండు మామిడి ముక్కలు తీసుకున్నారు. "అసలు మిమ్మల్ని భోజనం చెయ్యమనే అడుగుదా మనుకున్నాను కానీ......" ఆగిపోయాడు మధ్యలోనే మౌళి.

"ఊఁ, కానీ....... నా కలాంటి పట్టింపులు లేవని మీ నాన్న కావాడే చెప్పాను. మౌళి! మనస్సులో ఒక టుంచుకుని, మాటల్లో, మరొకటి చెప్పే తత్వం కాదు నాది, నీకు అనుమానంగా ఉంటే ఈ రాత్రి కి మీ ఇంట్లో భోజనంచేసి మరీ వెళ్తాను" అన్నారు. మౌళి, ఆనందంగా, "అలాగే గనక జరిగితే మా సంసార జీవితంలో తొలిసారిగా చేస్తున్న అతిథి సత్కారం అని ఆనందిస్తాం మాస్టారూ!" అన్నాడు. "అలాగే తప్పక మీ కోరిక తీరుస్తాను" అన్నారు మాస్టారు. "అప్పు డప్పుడూ మన వూరివాళ్ళు ఇక్కడ కనిపిస్తూ ఉంటారు. వాళ్ళను పలకరించా లంటే ఏదో తెలియని భయం సన్నావరించేది. వాళ్ళకు కనిపించకుండా తప్పుకు తిరిగేవాణ్ని."

"అంతరాత్మ సాక్షిగా నువ్వు చేసింది తప్పు లేదని నీకు తోచినప్పుడు మనుష్యులకేకాదు. భగ వంతునికి కూడా భయపడవల్సిన పనిలేదు లే!" బయటికివెళ్ళి చేతులు కడుక్కువచ్చారు. దూరంగా నిలబడ్డ సుగుణ శ్రద్ధగా మాస్టారి మాటలు వింటోంది.

"అలాగనే మన వూరి రమణయ్యనాయుడుగారి అబ్బాయి సుబ్బారావు కనిపిస్తే — ఒక్కే స్కూల్లో చదువుకున్నాం. ఒకే వూరివాళ్ళంగదా అని—పలక్ష రించాను. అతనే చెప్పాడు నాన్నగారు పోయిన సంగతి. మరోకసారి బస్సుస్టాపులో కనిపించి నప్పుడు పలకరిస్తే చుర చుర చూసి వెళ్ళిపోయాడు. ఎందుకో ఈ నాటికీ నా కర్థంకాదు. అందుకే మన వూరివాళ్ళు కనిపించినా పలకరించటానికి భయపడుతూ ఉంటాను" అన్నాడు మౌళి. "వింత వ్యక్తులు" అని నవ్వారు మాస్టారు.

చాపమీద పడుకున్న పిల్లల్లో ఒకడు కళ్ళు తెరిచి చూస్తున్నాడు. మౌళివెళ్ళి వాణ్ణి ఎత్తుకుని వచ్చి, "వీడే మాస్టారూ! మా జ్యేష్ఠుడు, చిన్న ముకుందరామయ్య" అన్నాడు నవ్వుతూ. "అలాగా" అంటూ చేతుల్లోకి తీసుకున్నారు వాణ్ణి. అంతా సుగుణ పోలికే. పిల్లవాడు సన్నగా, బల హీనంగా ఉన్నాడు. కంటిక్రింది రెప్ప విరిచి చూశారు. ఎక్కడా రక్తపు జీర కనిపించలేదు. "చాలా బలహీనంగా ఉన్నట్టున్నాడు. ఏదైనా మందిప్పించు" అన్నారు మౌళి చేసే ఉద్యోగంతో టానిక్కులు కొనగలిగే తాహతు అతనికి లేదని ఆయనకు తెలియకపోలేదు.

"కాసేపు విశ్రాంతి తీసుకోండి మాస్టారూ!" అంటూ పిల్లవాణ్ణి తీసుకుని దిండు తెచ్చివేశాడు. ఆయన నడుం వాల్చారు. కొద్దిసేపు వాళ్ల వూరి విషయాలు మాట్లాడుకున్నారు. మాస్టారు ఆలో చిస్తున్నారు. "ముకుందరామయ్య అంతిమ కోరిక అతనికి ఏ విధంగా తెలియజెయ్యాలి, అది విన్న తర్వాత అతని హృదయం ఏ విధంగా పరిణామం చెందుతుంది" అని కళ్ళు మూసుకున్నారు.

* * *

మౌళి ఆవిధంగా వివాహం చేసుకుని కన్నతండ్రిని సహితం లెక్కచెయ్యక, ఇల్లువదలి వెళ్ళిపోయేసరికి ముకుందరామయ్యమీద, బంధువర్గంలోనుంచి అనుకో కోని నూటే, పోటీ మాటలు అనేకం వచ్చాయి. పైకి గంభీరంగా కనిపిస్తున్నా, మనస్సులో కుమిలిపో సాగారు ముకుందరామయ్య. చంద్రమౌళి చేసిన పనికి శారీరకంగా కాకపోయినా, మానసికంగా కుమిలిపోయాడు. బంధువుల కూటమిలో ఆయన కొడుకు చేసిన పని ఒక మాయని మచ్చగా ప్రచార మవుతోంది. తెలిసీ, తెలియని వయస్సులో తల్లి పోయినా, కన్నతల్లికన్నా మిన్నగా వాణ్ణి పెంచినా, వాడెందు కలా తయారయ్యాడు? వాడికేం లోపం చేశాడని? ఈ ప్రశ్నలకు ఆనాటికీ ముకుంద రామయ్యకు సమాధానం దొరకలేదు.

పెద్దవాడు ఆవిధంగా ఆయనతో ప్రేమబంధాలు తెంచుకుని వెళ్ళిపోయేసరికి చిన్నవాడూ అదే విధంగా తయారవుతాడేమోననే భయంతో ఆ సంవత్సరం సత్యానికి పెళ్లి చేసేశాడు ముకుందరామయ్య. వయస్సులో పెద తేడా లేకపోయినా, అది శేషయ్య తన కూతురును, సత్యానికివ్వటానికి అభ్యంతరం చెప్పలేదు. చిట్టెమ్మకు, సత్యానికీ వివాహం జరిగి పోయింది. ఆ వేడిలో ఆదిశేషయ్య ఒత్తిడితో ముకుంద రామయ్య, మౌళిమీద కోపంతో ఆస్తినంతా సత్యానికి ఇష్టానుసారం వ్రాసేశాడు.

అదే సంవత్సరం సుబ్రహ్మణ్యం మాస్టారు, గోపాలకృష్ణకు వివాహం తలపెట్టారు. ఆయ నకు ముకుందరామయ్యమీద ఏనాడూ కోపంలేదు. పెళ్లి శుభలేఖ అందించి, ఆహ్వానించారు. మండి పడ్డాడు ముకుందరామయ్య. నా గుమ్మం ఎందుకు తొక్కావ్! బుద్ధిఉన్నవాడికి ఒక్కమాట చాలు" అంటూ కడుపులోనిదావాన్ని ఒక్కసారి వెళ్ళగ కించాడు, శుభలేఖను ముక్కలుగా చించి నేలకేసి కొట్టాడు. మాస్టారి మనస్సు చివుక్కుమంది. ఎందుకు వెళ్ళినా అనుకుంటూ బయటికి వచ్చే శారు. నీలాంబరంను పిలిచినా రాలేదు పెళ్ళికి.


* * *

మాస్టారు కళ్ళు తెరిచి చూసేసరికి మౌళి కూర్చుని పేపరు చూస్తున్నాడు. వంటిల్లు అనబడే తెర వెనుక గిన్నె లేవో చప్పుడవుతున్నాయి. మౌళి రెండో కొడుకులేచి ఏడుపు ప్రారంభించాడు. లేచి మౌళి ఎత్తుకుని వాణ్ణి కూడా మాస్టారికి చూపించాడు. "ముఖం కడుక్కోండి మాస్టారూ!" అని చెంబుతో నీళు తెచ్చిఇచ్చింది సుగుణ. మాస్టారు చేతి గడియారం చేసుకున్నారు. నాలుగు గంటలు కావస్తోంది. లేచివెళ్లి ముఖం కడుక్కున్నారు. మౌళి తుండు ఇచ్చాడు. కాఫీ తెచ్చి ఇచ్చింది సుగుణ. కాఫీ తీసుకున్న తరువాత "అలా వెళ్ళి వద్దామా?" అన్నాడు మౌళి. మాస్టారులేచి నిలబడ్డారు.

ఇద్దరూ బయటికివచ్చి నడువసాగారు. మాస్టా రు మెల్లగా ముకుందరామయ్య అంతిమ కోరికను చెప్పటానికి ఉపక్రమించారు.

* * *

అవి వేసవి సెలవులు. మరొక వారంరోజుల్లో పరీక్షా ఫలితాలు తెలియజెయ్యాలి. సుబ్రహ్మణ్యం




బి. లలిత కాకినాడ.

మీ అరికాళ్ళయందలి, అరిచేతులందలి

చర్మపు పగుళ్లకు, పొక్కులకు

చిడుమునకు, దురదలకు



సపట్ మలామ్

వాడండి

ఇది మీ చర్మమును నునుపుగా, ఆరోగ్యంగా వుంచును.

ప్రతిచోట అమ్మబడును.

తయారుచేయువారు: సపట్ & కంపెనీ, బొంబాయి-2.



కాల్గేట్ టూత్ బ్రష్

మీ దంతములను

ఎక్కువ శక్తివంతముగా

శుభ్రపరుచునట్లుగా

తయారైనది!




శాస్త్రోక్తముగా తయారు చేయబడిన కాల్గేట్ టూత్ బ్రష్ చాల సులభముగా పండ్ల సందులలోకి పోవును....లోపలిభాగమును, వెలుపలిభాగమును ఎక్కువ శక్తివంతముగా శుభ్రపరుచును.... మెత్తగా తోమినచో చిగుళ్ళను గట్టి పరచును: కాల్గేట్ టూత్ బ్రష్ వాడి మీ పండ్లను, చిగుళ్ళను జాగ్రత్తగా వుంచండి.

4 సైజులు: ★ పెద్దలకు ★ చిన్నవారికి ★ పిల్లలకు ★ పసిపిల్లలకు

★ గట్టివి ★ ఓమాదిరివి ★ మెత్తనివి

అంతేగాక డీలక్స్ ఆరోగ్యదాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగూడా లభించును:

శాశ్వతమైన శుద్ధిచేసిన నైలాన్ కుచ్చుల వలన ఇది బాగా మన్నుతుంది!




TB/G/12 T


# వ్యధిత హృదయాలు

మాస్టారు తెలుగులో ఉత్తీర్ణులైనవారి లిస్టును తయారు చేస్తున్నారు. అంతకు వారం రోజులు ముందే ముకుందరామయ్యకిందెట్లు, మీదెట్లుగా ఉన్నాడనీ చూచాయగా విన్నారు. ఎలా ఉన్నాడో చూసిరావాలని అనిపించినా, గోపాలకృష్ణ పెళ్ళికి పిలవటానికి వెళ్ళినప్పుడు జరిగిన సంఘటన గుర్తుకొచ్చి, అలా చెయ్యనిచ్చిందికాదు.


ఆరునెలల పూర్వందాకా అప్పుడప్పుడూ ముకుందరామయ్య కనిపిస్తూ ఉండేవాడు. మాస్టార్ని చూసినప్పుడల్లా, బొమ ముడివేసి పిలుంచే మరొక సందులోకి తప్పుకునేవాడు. లేకపోతే రుసరుస నడిచిపోతూ, ఆయనను ఒక పురుగులాగాచూసి వెళ్లేవాడు ముకుందరామయ్య. కొందరు అనుకుంటూ ఉండగా విన్నారు మాస్టారు. 'ఆయనకు సుస్తీగా ఉందనీ, చిన్నకొడుకు, కోడలు సహాయ సేవలు కించిత్తు గూడా ఆయనకు లభించటం లేదనీ, ఒక దిక్కులేనివాడుగా జమకట్టి వడ్లకొట్లో పారేశారనీ, ఆదిశేషయ్య, అతని భార్యా ఆయనను [illegible]' అంతా విని మనస్సులో బాధపడ్డారు.

అనుమానం వచ్చి పరీక్ష పేపర్లకట్టవిప్పి వరుస నెంబరు ప్రకారం చూస్తున్నారు మాస్టారు.

గుమ్మం ముందు ఏదో అలికిడైంది. తలెత్తి చూశారు మాస్టారు. ముకుందరామయ్య పెద్ద పాలేరు. నమస్కరించి, "పెద్దయ్యగారు మిమ్మల్ని ఒకసారి రమ్మన్నారు బాబూ!" అన్నాడు. మాస్టారికి ఆశ్చర్యం వేసింది. "ఎవర్ని నన్నా?" అన్నారు అనుమానంగా. "అవును బాబూ! మిమ్మల్నే" అన్నాడు "ఎవరు ముకుందరామయ్యా?" ఇంకా అనుమానం తీరక అడిగారు. "అవును" అన్నాడు పాలేరు. "వస్తున్నావద" అని పేపర్లు కట్టకట్టి డ్రాయర్లో పెట్టి, ఇంటికి తాళంవేసి బయలుదేరారు.

వీధి గదిలో పడుకున్నాడు ముకుందరామయ్య. పూర్వం అది వడ్లకొట్టుగా వాడేవారు. గాలిరాదు. కిటికీలు అసలే లేవు. వెలుగు ఒక్క గుమ్మంద్వారా మాత్రమే వస్తోంది. ముకుందరామయ్యను దగ్గరగాచూసి, ఉలిక్కిపడ్డారు మాస్టారు. తెల్లగా పాలిపోయి, మంచానికి అంటుకుపోయాడు. లోతుకుపోయిన కళ్ళలోనుంచీ ఏకధారగా కన్నీళ్ళు ప్రవహిస్తున్నాయి. మాస్టార్నిచూసి, సిగ్గుపడుతూ, ఏదో చెప్పాలనుకుని చెప్పలేక అవస్థ పడుతున్నాడు. అది గ్రహించారు మాస్టారు.

"రా, సుబ్రహ్మణ్యం! అలా కూర్చో" అంటూ దూరంగాఉన్న స్టూలును చూపించాడు. దాన్ని ముకుందరామయ్య దగ్గరగ లాక్కొని కూర్చున్నారు మాస్టారు. ముకుందరామయ్య చిన్న కోడలు చిట్టెమ్మ గదిలోకి తొంగిచూసి, చరచరా వెళ్ళిపోయింది. "జీవితంలో చంద్రమౌళికి తీరని ద్రోహమే చేశాను సుబ్రహ్మణ్యం! అదే నన్ను ఈనాడు కట్టి కుడుపుతోంది. వాడేదో [illegible] చేశాడని తరిమివేశాను. చిన్నవాడేదో ఉద్ధరిస్తాడని ఉన్నదంతా కట్టబెట్టాను. నిజం గ్రహించిన ఈనాడు నిస్సహాయుణ్ణైపోయాను మాస్టారూ! నిస్సహాయుణ్ణైపోయాను.......వాడికి చేసిన అన్యాయానికి నాకు తగిన ప్రతిఫలాన్నే ఇస్తున్నాడు భగవంతుడు!" అంటూ అంతవరకూ కడుపులో





# వ్యథిత హృదయాలు

తప్పక ఉండాలి మాస్టారూ!" అన్నారు మోహన రావుగారు నవ్వుతూ. ఆయనను విడిచి వెళ్ళాలంటే మాస్టారికి ఏదో బాధ అనిపించింది. రెండు గంటల్లో, ఎంత అనుబంధం. "అలాగే" అని బయల్దేరారు.

ఆరాత్రి మాస్టారు, మౌళి ఆతిథ్యం అందుకున్నారు. సుగుణకు, మౌళికీ ఆనందానికి అవధులు లేవు. మాస్టారి బంపంతంతో పరపన కూర్చుని భోంచేశాడు మౌళి.

ఒక అరగంట విశ్రాంతి తీసుకుని బయల్దేరారు మాస్టారు. "ఈ రాత్రికి ఇక్కడే ఉండండి మాస్టారూ! ప్రొద్దునే వెళుదురుగాని" అంది సుగుణ.

"కాదమ్మా! అబ్బాయికి, అమ్మాయికీ చెప్పను గూడా చెప్పలేదు. వాళ్ళేం కంగారుపడుతుంటారో, మరొకసారి వచ్చినప్పుడు ఉంటాగా" అన్నారు. "తప్పకుండా రండి! అమ్మని, నాన్నగారిని అడిగాననీ చెప్పండి" అంది సుగుణ గద్గదికంగా. "అలాగే" అంటూ జేబులోనుంచి అయిదు రూపాయల కాగితం తీసి, మౌళి పెద్దకొడుకు చేతిలో పెడుతూ బుగ్గనిమిరారు మాస్టారు. "ఇదేమిటి మాస్టారూ!" అంటూ మౌళి అంటుండగా "మాట్లాడకు మౌళీ! మీ ఆనందం తీర్చాలని నేను మీ ఇంట్లో భోంచేశాను, మరి మీరు నా ఆనందం తీర్చొద్దూ" అంటూ "వస్తానుతల్లీ" అని సుగుణకు చెప్పి గుమ్మందగ్గర విడిచిన చెప్పులు వేసుకుని బయటికి వచ్చారు. గుమ్మందాకా వచ్చిన సుగుణ కళ్ళనిండుగా ఉన్ననీళ్ళు కనిపించాయి మాస్టారుకి. మౌళి నిశ్శబ్దంగా మాస్టార్ని అనుసరించాడు. త్రోవలో అన్నారు "పిల్లలు చాలాబలహీనంగా ఉన్నారు. ఏ విధంగానైనా మందిప్పించు" అని. అతను మాట్లాడలేదు.

రిక్షా ఎక్కారు. "మీ అబ్బాయిగారివద్ద ఉండిపోవటానికే వచ్చారా?" అన్నాడు మౌళి.

"అక్కలేదు, మొన్ననే హెడ్మాస్టారు ఉత్తరం వ్రాశారు, క్రొత్తగావచ్చిన తెలుగు పండిట్ టీచింగు అంతబాగాలేదుట, ఆయనను జూనియర్ క్లాసులకువేసి, నా సర్వీసు మరొకసంవత్సరం కంటిన్యూ చెయ్యాలనుకుంటున్నారట, అలాంటప్పుడు వెళ్ళక తప్పదు" అన్నారు మాస్టారు.

"ఎందుకు మాస్టారూ! ఈ వయస్సులో మీ కింకా యీ తిప్పలు, హాయిగా కొడుకు—కోడల్ని చూసుకుంటూ ఇక్కడే ఉండక, అన్నాడు. ఆయన చిన్నగా నవ్వారు. 'అది అంతసులభమా' అనుకున్నారు.

బస్సులో కూర్చున్నతర్వాత మౌళి తన అడ్రసు కాగితంమీద వ్రాసియిస్తూ "అప్పుడప్పుడూ ఉత్తరాలు వ్రాస్తూ ఉండండి మాస్టారూ! నేను ఇల్లు విడిచివచ్చిన క్రొత్తలో మీకు ఉత్తరం వ్రాద్దామనుకొని ప్రారంభించికూడా విరమించుకున్నాను. యీ వాడు మీలోని ఆత్మీయతను తెలుసుకున్నాను. రెండుమూడుసార్లు సుగుణ పిలాంబకేం స్త్రీ ఇంటికి ఉత్తరాలువ్రాసి జవాబులు పొందలేక బాధపడింది. ఏమిటో మాస్టారూ! యిప్పుడు నేను అనుకుంటున్నాను, సుగుణను పెళ్ళిచేసుకున్నానన్న మాటేగాని జీవితంలో ఆమెకు యిష్టమేమిటో మనసులో కోరికలేమిటో, అవి తీర్చాలన్న తలంపే